**గ్రేస్ పీరియడ్‌లో స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల మార్పిడికి అవకాశం - కేవైసీ మరియు అకౌంట్ వివరాల నిర్ధారణ**

డిసెంబర్ 31, 2016

RBI/2016-17/205
DCM (Plg) No.2170/10.27.00/2016-17

ద ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ /చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ప్రభుత్వ రంగ బ్యాంకులు/ప్రేవేట్ రంగ బ్యాంకులు/విదేశీ బ్యాంకులు/
స్థానిక గ్రామీణ బ్యాంకులు/పట్టణ సహకార బ్యాంకులు/ రాష్ట్ర సహకార బ్యాంకులు/
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు

డియర్ సర్,

**గ్రేస్ పీరియడ్‌లో స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల మార్పిడికి అవకాశం - కేవైసీ మరియు అకౌంట్ వివరాల నిర్ధారణ**

దయచేసి భారత ప్రభుత్వం డిసెంబర్ 30, 2016న స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల (పూచీకత్తు పరిసమాప్తి)పై జారీ చేసిన ఆర్డినెన్స్ నెం. 10 ఆఫ్ 2016 ను గమనించండి.

2. పైన పేర్కొన్న అంశములోని పేరా 4.1 ప్రకారం, నవంబర్ 10 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో భారతదేశంలో లేని కారణంగా స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మార్చుకోలేకపోయిన భారతదేశ పౌరులు మరియు ప్రవాస భారతీయుల నిమిత్తం వాటిని మార్చుకొనేందుకు అవకాశం కల్పించడమైనది. మరీ ప్రత్యేకించి, కేవలం ఎవరి అకౌంట్లు కేవైసీ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో మరియు ఎవరైతే నవంబర్ 10 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్యకాలంలో తమ అకౌంట్ లో స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను జమ చేయలేదో వారికి మాత్రమే ఈ అవకాశం లభిస్తుంది.

3. పైన పేర్కొన్న సమాచారం బ్యాంకుల వద్ద ఉన్న నేపథ్యంలో ఆర్ బీఐ యొక్క నిర్దిష్ట కార్యాలయాలు (i) కైవైసీ స్టేటస్ నిర్ధారించుకొనేందుకు (ii) స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల జమ సమాచారాన్ని తెలుసుకొనేందుకు, నోట్లను సమర్పిస్తున్న వారి అకౌంట్ లో జమ చేసి

ఉన్నట్లయితే, బ్యాంకులను సంప్రదిస్తాయి. అందువల్ల బ్యాంకులు అలాంటి సమాచారం కోరుతూ తమకు విజ్ఞప్తి అందిన ఏడు రోజులలోగా సమాచారం ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా సూచించడమైనది. మా కార్యాలయాలు సంప్రదించే నిమిత్తం బ్యాంకులు ఇందుకోసం జనరల్ మేనేజర్ స్థాయిలోని అధికారిని నోడల్ అధికారిగా నియమించాలి. నోడల్ అధికారి యొక్క పేరు, కాంటాక్ట్ వివరాలను (ఈమెయిల్ ఐడీ సహా) మెయిల్ చేయండి.

4. దయచేసి అందినట్లు తెలుపగలరు.

మీ విశ్వసనీయులు,

(పి. విజయ కుమార్)
చీఫ్ జనరల్ మేనేజర్

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**గ్రేస్ పీరియ డ్ లో స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల (SBN) మార్పిడికి అవకాశం**

భారత ప్రభుత్వం డిసెంబర్ 30, 2016న జారీ చేసిన స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల (పూచీకత్తు పరిసమాప్తి) ఆర్డినెన్స్ , 2016లోని సెక్షన్ 4 (1) మరియు డిసెంబర్ 30, 2016న జారీ చేసిన నోటిఫికేషన్ S.O. 4251(E) ప్రకారం - నవంబర్ 09, 2016 నుండి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో దేశంలో లేని కారణంగా గతంలో స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మార్చుకోగలిగే అవకాశాన్ని పొందలేకపోయిన భారత పౌరుల నిమిత్తం రిజర్వ్ బ్యాంక్ పైన పేర్కొన్న సదుపాయాన్ని రూపొందించడం జరిగింది.

ఈ అవకాశం కింద కల్పించిన సదుపాయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**2. మార్చుకొనే ప్రదేశాలు :**

ఈ నోట్ల మార్పిడి సదుపాయాన్ని ముంబై, న్యూఢిల్లీ, చెన్నై, కోల్ కతా, నాగ్ పూర్ లలోని రిజర్వ్ బ్యాంకు యొక్క 5 కార్యాలయాల వద్ద పొందవచ్చు.

**3. అర్హత కలిగిన వారు**

3.1 ఈ సదుపాయాన్ని కేవలం వ్యక్తిగత స్థాయిలోని భారతీయ పౌరులు మాత్రమే, అదీ పేర్కొన్న సమయంలో ఒకసారి మాత్రమే నోట్లను మార్చుకొనగలిగే అవకాశముంది. ఈ అవకాశం కింద థర్డ్ పార్టీలకు మార్పిడి అవకాశం కల్పించరు.

3.2 స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను కలిగిన భారతీయ పౌరులలో రెండు వర్గాల వారు ఈ అవ కాశాన్ని ఉపయోగించుకోవచ్చు.

i) నవంబర్ 09 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్యకాలంలో భారతదేశంలో లేని భారతదేశ పౌరులు;

ii) నవంబర్ 09 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్యకాలంలో భారతదేశంలో లేని ప్రవాస భార తీయులు

3.3 ఈ అవకాశం నేపాల్, భూటాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఉన్న భారతీయ పౌరులకు వర్తించదు.

3.4 ఈ అవకాశం కింద విధించిన నియమ నిబంధనలు, పైన పేర్కొన్న రెండు వర్గాల వారి విషయంలో దీనిని ఏ విధంగా అమలు చేస్తారు అన్నది ఈ క్రింద పేర్కొనడం జరిగింది.

**ఎ. భారతదేశంలో ఉండే పౌరులు**

i. నవంబర్ 9, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో దేశంలో లేని దేశ పౌరులు ఈ అవకాశాన్ని ఈ పథకం అమలులో ఉన్న కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే ఉపయోగించుకొనే అవకాశం ఉంది.

ii. స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల మార్పిడి విషయంలో ఎంత నగదును మార్చుకోవచ్చు అనే విషయంలో ఎలాంటి పరిమితులూ లేవు.

iii. మార్చుకోదలచిన నోట్ల వివరాలను Annex-1 లో పేర్కొన్న ఫామ్ లో పూర్తి చేసి, దానికి ఆ సమయంలో మీరు విదేశాలలో ఉన్నారనడానికి తగిన సాక్ష్యాలను జతపరచి, సమర్పించాలి.

iv. నవంబర్ 9, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో మీరు దేశంలో లేరు అనడానికి సాక్ష్యంగా ఇమ్మిగ్రేషన్ స్టాంపు కలిగిన పాస్ పోర్టు కాపీని సమర్పించాలి. పరిశీలన నిమిత్తం ఆర్బీఐ కౌంటర్ వద్ద మీ అసలు పాస్ పోర్టును చూపించాలి.

v. నవంబర్ 10, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో ఎక్కడా స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను జమ చేయలేదనడానికి సాక్ష్యంగా అన్ని బ్యాంకుల స్టేట్ మెంట్లు సమర్పించాలి.

vi. మార్చుకొనదలచిన నోట్లను ఒక చెల్లుబాటయే గుర్తింపు ధృవపత్రం, వారి ఆధార్ సంఖ్యతో పాటు కేవైసీ నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఖాతాదారు బ్యాంకు అకౌంట్ వివరాలను సమర్పించాలి.

vii. ఐటీ రూల్స్, 1962లోని సెక్షన్ 114B కు అనుగుణంగా, తగిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

viii. నోట్లను సమర్పించే వారికి వారి అకౌంట్ లో జమ చేయాల్సిన నగదు విషయంపై, నోట్లను స్వీకరించినట్లు ఒక ధృవపత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది.

ix. నోట్లను సమర్పించే వారు నవంబర్ 10, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో విదేశాలలో ఉన్నారని, వారి అకౌంట్ కేవైసీ నిబంధనలకు అనుగుణంగా ఉందని, ఇతర నియమనిబంధనలను పూర్తి చేయడం జరిగిందని, మార్చుకొనేందుకు సమర్పించిన నోట్లు అసలైనవి అని నిర్ధారించుకున్న అనంతరం వారు సమర్పించిన నోట్లకు సమానమైన నగదును వారి  అకౌంట్ లో జమ చేయడం జరుగుతుంది.

**బి) ప్రవాస భారతీయులు (**NRI**లు)**

i. నవంబర్ 9, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో భారతదేశంలోని ప్రవాస భారతీయులు మాత్రమే ఈ అవకాశాన్ని ఈ పథకం అమలులో ఉన్న కాలంలో కేవలం ఒక్క సారి మాత్రమే ఉపయోగించుకొనే అవకాశం ఉంది.

ii. మార్చుకోదలచిన నోట్లను Annex- 2 లో సూచించిన ఫామ్ తో పాటు సమర్పించాలి.

iii. మార్చుకోదలచిన నోట్లను ఫెమా నిబంధనలకు అనుగుణంగా ఎప్పుడు భారత దేశం వెలుపలికి తీసుకెళ్లడం జరిగింది అన్నదానిని అనుసరించి, ఒక వ్యక్తి అత్యధికంగా కేవలం రూ.25,000 మాత్రమే మార్చుకొనగలిగే అవకాశముంది.

iv. నవంబర్ 9, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో మీరు దేశంలో లేరు అనడానికి సాక్ష్యంగా ఇమ్మిగ్రేషన్ స్టాంపు కలిగిన పాస్ పోర్టు కాపీని సమర్పించాలి. పరిశీలన నిమిత్తం ఆర్బీఐ కౌంటర్ వద్ద మీ అసలు పాస్ పోర్టును చూపించాలి.

v. భారతీయ కస్టమ్స్ అధికారులు డిసెంబర్ 30, 2016 అనంతరం దేశంలోకి వచ్చిన SBN వివరాలు, వాటి విలువను పేర్కొంటూ రెడ్ ఛానెల్ ద్వారా జారీ చేసిన సర్టిఫికేట్ ను సమ ర్పించాలి.

vi. నవంబర్ 10, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో ఎక్కడా స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను జమ చేయలేదనడానికి సాక్ష్యంగా అన్ని బ్యాంకుల స్టేట్ మెంట్లు సమ ర్పించాలి.

vii. ఐటీ రూల్స్, 1962లోని సెక్షన్ 114B కు అనుగుణంగా, తగిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

viii. నోట్లను సమర్పించే వారికి వారి అకౌంట్ లో జమ చేయాల్సిన నగదు విషయంపై, నోట్లను స్వీకరించినట్లు ఒక ధృవపత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది.

ix. నోట్లను సమర్పించే వారు నవంబర్ 10, 2016 నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో విదేశాలలో ఉన్నారని, వారి అకౌంట్ కేవైసీ నిబంధనలకు అనుగుణంగా ఉందని, ఇతర నియమనిబంధనలను పూర్తి చేయడం జరిగిందని, మార్చుకొనేందుకు సమర్పించిన నోట్లు అసలైనవి అని నిర్ధారించుకున్న అనంతరం వారు సమర్పించిన నోట్లకు సమానమైన నగదును వారి  అకౌంట్ లో జమ చేయడం జరుగుతుంది.

**4. కాలపరిమితి**

ఈ సదుపాయం భారత పౌరులకు జనవరి 2, 2017 నుంచి మార్చి 31, 2017 వరకు మరియు ప్రవాస భారతీయులకు జనవరి 2, 2017 నుంచి జూన్ 30, 2017 వరకు అందుబాటులో ఉంటుంది.

**5. నివేదనలు**

ఎవరైనా వ్యక్తులు సమర్పించిన స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లకు సమానమైన నగదును వారి అకౌంట్ లో జమ చేయడానికి రిజర్వ్ బ్యాంక్ నిరాకరించినట్లయితే, అట్టివారు అలాంటి నిరాకరణకు సంబంధించిన వివరాలు తమకు అందిన పధ్నాలుగు రోజుల లోపు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ రిజర్వ్ భ్యాంకుకు తమ నివేదన అందజేయవచ్చు.అలాంటి నివేదలను సెంట్రల్ బోర్డ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్రటరీస్ డిపార్ట్ మెంట్, సెంట్రల్ ఆఫీస్ బిల్డింగ్, 16వ అంతస్తు, షహీద్ భగత్ సింగ్ మార్గ్, ముంబై- 400 001కు పంపుకోవాలి. నివేదనలను ఈమెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

Annex 1

**సమర్పించాల్సిన పత్రం (భారతదేశంలో ఉండే పౌరులకు)**

ప్రాంతీయ డైరెక్టర్,

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---------------------- (కార్యాలయం పేరు)

డియర్ సర్,

**స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లు (SBNలు) స్వీకరించేందుకు దరఖాస్తు**

నేను నవంబర్ 10, నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో విదేశాలలో ఉన్న కారణంగా నా వద్ద ఉన్న SBNలను ఏ బ్యాంకు శాఖలో కానీ, పోస్ట్ ఆఫీసులో కానీ మార్చుకోలేక/ డిపాజిట్ చేయలేకపోయిన కారణంగా దయచేసి ఈ వివరాల ప్రకారం నా వద్ద ఉన్న SBNలను స్వీకరించి దానికి సమానమైన నగదును నా బ్యాంకు అకౌంట్లో జమ చేయగలరు. పైన పేర్కొన్న సమయంలో నేను విదేశాలలో ఉన్నాననడానికి తగిన సాక్ష్యాధారాలను జతపరుస్తున్నాను.

2. నా వ్యక్తిగత వివరాలను ఈ క్రింద ఇవ్వడం జరిగింది :

| పేరు | చిరునామా | మొబైల్/ ల్యాండ్ లైన్ | మెయిల్ ఐడీ | పాన్ లేదా ఫామ్ 60 | ఆధార్ సంఖ్య | గుర్తింపు ధ్రువపత్రం వివరాలు - ఏ రకమైన పత్రం, దాని సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

3. ఎ. నగదును జమ చేయమని కోరుతున్న బ్యాంకు ఖాతా వివరాలు :

| ఖాతాదారు | అకౌంట్ నెం | ఏ రకం అకౌంట్ | బ్యాంకు పేరు | శాఖ పేరు, | IFSC కోడ్ |
|---|---|---|---|---|---|

| | | | | | |
|---|---|---|---|---|---|
| పేరు | | | | చిరునామా | |
| | | | | | |

3. బి. భారతదేశంలోని ఇతర బ్యాంకులలో ఉన్న అకౌంట్ల వివరాలు:

| ఖాతాదారు పేరు | అకౌంట్ నెం | ఏ రకం అకౌంట్ | బ్యాంకు పేరు | శాఖ పేరు, చిరునామా | IFSC కోడ్ |
|---|---|---|---|---|---|
| | | | | | |

4. సమర్పించిన నోట్ల వివరాలు

| | రూ.500 (నోట్ల సంఖ్య) | రూ.1000 (నోట్ల సంఖ్య) | మొత్తం నోట్ల సంఖ్య | మొత్తం విలువ |
|---|---|---|---|---|
| SBNలు | | | | |

5. వాగ్దానము:

i. నేను నవంబర్ 10, 2016 మరియు డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో గతంలో ప్రకటించిన SBNల మార్పిడి/డిపాజిట్ పథకాన్ని ఉపయోగించుకోలేదని ఇందుమూలంగా వాగ్దానము చేయుచున్నాను.

ii. నేను సమర్పించిన SBNలు పరీక్షించబడతాయని, వాటిలో ఏ నోటు అయినా నకిలీ నోటు అని తెలినా/వాటిలో ఏవైనా చెల్లుబాటు కానివి ఉన్నా, దాని విలువను నాకు చెల్లించరన్న విషయం నాకు తెలుసని అని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను.

iii. నేను సమర్పించిన నోట్లలో ఏదైనా నకిలీనోటు పట్టుబడినట్లయితే, ఆ విషయాన్ని ప్రస్తుతం దేశంలోని చట్టాలకు అనుగుణంగా పోలీసులకు తెలియజేయవచ్చు.

iv. నా అకౌంట్ లో జమ చేయదగిన నగదు విలువ, కేవైసీ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉన్న నా అకౌంట్ లో జమ చేయబడుతుంది.

v. నేను ఈ అవకాశాన్ని కేవలం ఒక్కసారే వినియోగించుకొంటున్నాను. ఈ అవకాశం నాకు భవిష్యత్తులో ఇక్కడ కానీ, ఇతర ఏ RBI కార్యాలయంలో కానీ అందుబాటులో ఉండదు.

vi. నేను సమర్పించిన వివరాలు అసత్యమని తేలితే మరియు/లేదా నా అకౌంట్ కేవైసీ నిబంధనలకు లోబడి లేనట్లయితే, దానికి RBI జవాబుదారీ వహించదు.

vii. నేను సమర్పించిన పత్రాలు/ ప్రమాణాలు అన్నీ అసలైనవి. వాటిలో ఏవైనా నిజమైనవి కావని తేలిన పక్షంలో నాపై పెట్టబోయే కేసులకు నేను జవాబుదారీగా ఉంటాను.

మీ విశ్వసనీయులు,

(సంతకం)

(పేరు)

తేదీ:

జతపరచినవి:

i. నవంబర్ 09, మరియు డిసెంబర్ 30, 2016 మధ్యకాలంలో విదేశాలలో ఉన్నట్లు సాక్ష్యంగా పాస్ పోర్టు కాపీ.

ii.  చెల్లుబాటయ్యే గుర్తింపు ధృవపత్రం/ఆధార్ కార్డు

iii. పాన్ కార్డు లేదా ఫామ్ 60

iv. బ్యాంక్ అకౌంట్ స్టేట్‌మెంట్ల కాపీలు

Annex 2

## సమర్పించాల్సిన పత్రం (ప్రవాస భారతీయులకు)

ప్రాంతీయ డైరెక్టర్,

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

----------------------- (కార్యాలయం పేరు)

డియర్ సర్,

**స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లు (SBNలు) స్వీకరించేందుకు దరఖాస్తు**

నేను నవంబర్ 10, నుంచి డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో విదేశాలలో ఉన్న కారణంగా నా వద్ద ఉన్న SBNలను ఏ బ్యాంకు శాఖలో కానీ, పోస్ట్ ఆఫీసులో కానీ మార్చుకోలేక/ డిపాజిట్ చేయలేకపోయిన కారణంగా దయచేసి ఈ వివరాల ప్రకారం నా వద్ద ఉన్న SBNలను స్వీకరించి దానికి సమానమైన నగదును నా బ్యాంకు అకౌంట్లో జమ చేయగలరు. పైన పేర్కొన్న సమయంలో నేను విదేశాలలో ఉన్నాననడానికి తగిన సాక్ష్యాధారాలను జతపరుస్తున్నాను.

2. నా వ్యక్తిగత వివరాలను ఈ క్రింద ఇవ్వడం జరిగింది :

| పేరు | భారతదేశంలో చిరునామా | నివాసం ఉంటున్న దేశంలో చిరునామా | కాంటాక్ట్ నెం. | భారతదేశంలో కాంటాక్ట్ నెం., ఉన్నట్లయితే | మెయిల్ ఐడీ | గుర్తింపు ధృవ పత్రం వివరాలు పాస్ పోర్టు సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

ఆధార్ సంఖ్య :

పాన్ :

3. ఎ. నగదును జమ చేయమని కోరుతున్న బ్యాంకు ఖాతా వివరాలు :

| ఖాతాదారు పేరు | అకౌంట్ నెం | ఏ రకం అకౌంట్ | బ్యాంకు పేరు | శాఖ పేరు, చిరునామా | IFSC కోడ్ |
|---|---|---|---|---|---|
| | | | | | |

3. బి. భారతదేశంలోని ఇతర బ్యాంకులలో ఉన్న అకౌంట్ల వివరాలు:

| ఖాతాదారు పేరు | అకౌంట్ నెం | ఏ రకం అకౌంట్ | బ్యాంకు పేరు | శాఖ పేరు, చిరునామా | IFSC కోడ్ |
|---|---|---|---|---|---|
| | | | | | |

4. సమర్పించిన నోట్ల వివరాలు

| | రూ.500 (నోట్ల సంఖ్య) | రూ.1000 (నోట్ల సంఖ్య) | మొత్తం నోట్ల సంఖ్య | మొత్తం విలువ |
|---|---|---|---|---|
| SBNలు | | | | |

5. వాగ్దానము:

i. నేను నవంబర్ 10, 2016 మరియు డిసెంబర్ 30, 2016 మధ్య కాలంలో గతంలో ప్రకటించిన SBNల మార్పిడి/డిపాజిట్ పథకాన్ని ఉపయోగించుకోలేదని ఇందుమూలంగా వాగ్దానము చేయుచున్నాను.

ii. నేను సమర్పించిన SBNలు పరీక్షించబడతాయని, వాటిలో ఏ నోటు అయినా నకిలీ నోటు అని తేలినా/వాటిలో ఏవైనా చెల్లుబాటు కానివి ఉన్నా, దాని విలువను నాకు చెల్లించరన్న విషయం నాకు తెలుసని అని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను.

iii. నేను సమర్పించిన నోట్లలో ఏదైనా నకిలీనోటు పట్టుబడినట్లయితే, ఆ విషయాన్ని ప్రస్తుతం దేశంలోని చట్టాలకు అనుగుణంగా పోలీసులకు తెలియజేయవచ్చు.

iv. నా అకౌంట్ లో జమ చేయదగిన నగదు విలువ, కేవైసీ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉన్న నా అకౌంట్ లో జమ చేయబడుతుంది.

v. నేను ఈ అవకాశాన్ని కేవలం ఒక్కసారే వినియోగించుకొంటున్నాను. ఈ అవకాశం నాకు భవిష్యత్తులో ఇక్కడ కానీ, ఇతర ఏ RBI కార్యాలయంలో కానీ అందుబాటులో ఉండదు.

vi. నేను సమర్పించిన వివరాలు అసత్యమని తేలితే మరియు/లేదా నా అకౌంట్ కేవైసీ నిబంధనలకు లోబడి లేనట్లయితే, దానికి RBI జవాబుదారీ వహించదు.

vii. నేను సమర్పించిన పత్రాలు/ ప్రమాణాలు అన్నీ అసలైనవి. వాటిలో ఏవైనా నిజమైనవి కావని తేలిన పక్షంలో నాపై పెట్టబోయే కేసులకు నేను జవాబుదారీగా ఉంటాను.

మీ విశ్వసనీయులు,

(సంతకం)

(పేరు)

తేదీ:

జతపరచినవి:

i. నవంబర్ 09, మరియు డిసెంబర్ 30, 2016 మధ్యకాలంలో విదేశాలలో ఉన్నట్లు సాక్ష్యంగా సమర్పించిన పత్రాలు.

ii. ఇండియన్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ముద్ర ఉన్న పాస్ పోర్టు కాపీ పేజీలు.

iii. రెడ్ ఛానెల్ ద్వారా వచ్చినపుడు భారతీయ కస్టమ్స్ అధికారులు దేశంలోకి SBNలను తీసుకువచ్చినట్లు సాక్ష్యంగా ఇచ్చిన సర్టిఫికేట్

iv. పాన్ కార్డు లేదా ఫామ్ 60

v. భారతదేశంలో ఉన్న బ్యాంక్ అకౌంట్ల స్టేట్మెంట్ కాపీలు